శ్రీరస్తు


ఆంజనేయ మంగళాష్టకం

శుభమస్తు

- భావార్థముతో -



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



ఆంజనేయ మంగళాష్టకం - భావార్థముతో -

01. గౌరీశివవాయువరాయ అంజనికేసరిసుతాయ చ।
అగ్నిపంచకజాతాయ ఆంజనేయాయ మంగళమ్॥

శివుని అంశగా ఉద్భవించినవాడు, కేసరి (వాయుదేవుడు) అంజన దేవి కుమారునిగా జన్మించినవాడు, అగ్నినుండి ఆవిర్భవించినవాడు అయిన శ్రీ ఆంజనేయునకు మంగళము.

- - - === - - -

02. వైశాఖేమాసి కృష్ణాయాం దశమ్యాం మందవాసరే
పూర్వాభాద్ర ప్రభూతాయ ఆంజనేయాయ మంగళమ్॥

వైశాఖ మాసములో, శుక్ల పక్షములో పదవ రోజున శనివారమునాడు పూర్వాభాద్ర నక్షత్రములో జన్మించిన శ్రీ ఆంజనేయునకు మంగళము.

- - - === - - -

03. పంచాననాయ భీమాయ కాలనేమిహరాయ చ।
కౌండిన్య గోత్ర జాతాయ ఆంజనేయాయ మంగళమ్॥

అయిదు ముఖములు కలిగి భీమపరాక్రముడు, కాలనేమి అనే రాక్షసుని సంహరించినవాడు, కౌండిన్య గోత్రములో జన్మించిన వాడు అయిన శ్రీ ఆంజనేయునకు మంగళము.

- - - === - - -

04. సువర్చలాకళత్రాయ చతుర్భుజధరాయ చ।
ఉష్ట్రారూఢాయ వీరాయ ఆంజనేయాయ మంగళమ్॥

సువర్చలా దేవికి ప్రాణనాథుడు, నాలుగు భుజములు కలవాడు, ఒంటెను వాహనముగా కలవాడు, వీరపరాక్రముడు అయిన శ్రీ ఆంజనేయునకు మంగళము.

- - - === - - -

05. దివ్యమంగళదేహాయ పీతాంబరధరాయ చ
తప్తకాంచనవర్ణాయ ఆంజనేయాయ మంగళమ్॥

దివ్యమైన శరీరమును కలిగినవాడు, పట్టు పీతాంబరములు (పసుపు వస్త్రములు) ధరించినవాడు, కరిగిన బంగారు వర్ణములో ప్రకాశించేవాడు అయిన శ్రీ ఆంజనేయునకు మంగళము.

- - - === - - -

06. కరుణారసవర్ణాయ ఫలాపూపప్రియాయ చ।
మాణిక్యహారకంఠాయ ఆంజనేయాయ మంగళమ్॥

కరుణారస పూర్ణుడు, మధురమైన పదార్థములను, ఫలములను ఇష్టపడువాడు, మాణిక్య హారమును కంఠమున ధరించివాడు అయిన శ్రీ ఆంజనేయునకు మంగళము.

- - - === - - -

07. భక్తరక్షణ శీలాయ జానకీశోకహారిణే।
సృష్టికారణభూతాయ ఆంజనేయాయ మంగళమ్॥

భక్తులను ఎల్లపుడు రక్షించువాడు, జానకీదేవి శోకమును నివారించినవాడు, సమస్త సృష్టికి కారణభూతుడు అయిన శ్రీ ఆంజనేయునకు మంగళము.

- - - === - - -

08. రంభావనవిహారాయ గంధమాదనవాసినే।
సర్వలోకైకనాథాయ ఆంజనేయాయ మంగళమ్॥

రంభా వనములో వన సంచారిగా సంచరించువాడు, గంధమాదన పర్వతంపైన నివసించువాడు, సకలలోకములకు నాయకుడైనవాడు అయిన శ్రీ ఆంజనేయునకు మంగళము.

– – – === – – –

– – ఇతి ఆంజనేయ మంగళాష్టకం సంపూర్ణమ్ – –



కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్



Kiron Type Institute